క్లుప్తంగా

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి ఫిబ్రవరి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రయిసున్నీసా బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఏప్రిల్ 13న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్ : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండీ బాబాషరీఫ్, బండమీది మల్లేష్, గోపగోని లక్ష్మణ్, అంతటి విజయబాలరాజు, పోలోజు వనజఅనిల్‌చారి, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణ, తాడూరి శిరీషపరమేష్, సందగళ్ల విజయసతీష్, ఉబ్బు వరమ్మవెంకటయ్య, కాంశెట్టి శైలజభాస్కర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి: మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పాల సంఘం మాజీ చైర్మన్ ఉడుత లక్ష్మయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. మదర్ డెయిరీ డైరెక్టర్, పాల సంఘం చైర్మన్ కస్తూరి పాండు మదర్ డెయిరీ సహకారంతో శనివారం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పాల సంఘం మాజీ చైర్మన్ ఉడుత శ్రీశైలం, నర్సింహ, డైరెక్టర్లు కృష్ణ, దేవేందర్, మధు, నరేష్, గణేష్, లక్ష్మి, సుశీల, సెక్రటరీ సుధాకర్, ప్రవీణ్, స్వామి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య కోరారు. ఈమేరకు శనివారం రామన్నపేట మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, గొరిగె సోములు, మునుకుంట్ల లెనిన్, గంటెపాక శివ, నీల ఐలయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలేరులో..

ఆలేరు రూరల్: ఆలేరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో నిర్వహించే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో అనురాధ, మల్లేషం, జయరాములు, దూపటి వెంకటేష్, సత్యరాజయ్య, పాలు, తులసయ్య, గణేష్, శంకర్, రాజు, శంకరయ్య, అంజయ్య పాల్గొన్నారు.

కులాల పేర్లలో మార్పులు, చేర్పులు చేయాలని వినతి

యాదగిరిగుట్ట: బీసీ కులాల పేర్లలో మార్పులు, చేర్పులు చేయాలని కోరుతూ తెలంగాణ బీసీ హక్కుల వేదిక కన్వీనర్ కాంబోజి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ బైరోజు వెంకటాచారి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషనర్ నిరంజన్, సభ్యులు బాలలక్ష్మీలకు వినతిపత్రం అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తేల్చకుండా ఎన్నికలు నిర్వహించవద్దని తెలిపారు.

సాగు జలాల పేరుతో కొత్త నాటకం

రాజాపేట: సాగు జలాల పేరుతో రాజాపేట మండల కేంద్రంలో జేఏసీ నాయకులు కొత్త నాటకం మొదలుపెట్టి రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ అన్నారు. శనివారం రాజాపేటలో వారు మాట్లాడారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిలివేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, నాయకులు బొంత సుధాకర్, రాంజీ నాయక్, చిమ్మి సత్యనారాయణ, కేదారి పాల్గొన్నారు.

అనారోగ్యంతో పోత్నక్ రోజా మృతి

భువనగిరి: మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ సతీమణి రోజా(47) శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్య సమస్యతో ఉన్న ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రానున్నారు.

తవ్వారు.. వదిలేశారు



చిన్నకొండూర్ రోడ్డు చౌరస్తాలో నడిరోడ్డులో డ్రైనేజీ కోసం తీసి వదిలేసిన గుంత

- చిన్నకొండూర్ రోడ్డు చౌరస్తాలో డ్రైనేజీ కోసం తవ్వకాలు
- పనులు పూర్తి చేయకపోవడంతో ప్రమాదకరంగా మారిన గుంత



రోడ్డు మధ్యన ప్రమాదకరంగా మారిన గుంత

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా సర్వీస్‌రోడ్ల వెంట డ్రైనేజీ నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. రోడ్లను ఎక్కడికక్కడ తవ్వి నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేస్తున్నారు. గత నెల రోజుల క్రితం పట్టణంలోని చిన్నకొండూర్ రోడ్డు చౌరస్తాలో డ్రైనేజీ కోసం తవ్వకాలు చేపట్టారు. వారం రోజుల అనంతరం సిమెంట్ పోశారు. మిగతా సగ భాగం కూడా డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి శిరీష స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి: పోచంపల్లిలో ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు కోరారు. శనివారం భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మహాసభల వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ బడుగు, బలహీన వర్గాల వారికి విద్య అందని ద్రాక్షలా చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవానీ శంకర్, నాయకులు ప్రశాంత్, కిషోర్, మమత, సోని, చైతన్యకుమార్‌రెడ్డి, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



విద్యుత్ కార్యాలయం జంక్షన్ వద్ద ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు, గ్రామస్తులు

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన మల్గ నవీన్‌కు 9వ తేదీన ట్రాక్టర్‌లోని విద్యుత్ స్తంభాలు ఢీ కొనడంతో కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. నవీన్ మృతికి కారణమైన కాంట్రాక్టర్, ట్రాక్టర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఆఫీస్ ఎదుట శనివారం బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. విద్యుత్ అధికారులు స్పందించి ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

భువనగిరి: అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో ఏదునూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పాలన గడిచినా ఇప్పటి వరకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సభ్యులు కొండ అశోక్, కృష్ణ, నాగమణి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చెక్కు అందజేస్తున్న దాతలు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న మహబూబ్‌అలీ భార్య అబ్బాస్‌బీకి క్యాన్సర్ రావడంతో చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు స్పందించి రూ.30 వేల చెక్కును మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అలీ చేతుల మీదుగా శనివారం మహబూబ్‌అలీకి అందజేశారు. కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, గంధం శ్రీనివాసరావు, ముప్పా వెంకట్‌రెడ్డి, నరేందర్, శ్రవణ్, రాంప్రసాద్, పురుగుల శ్రీనివాస్, గుండు ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీనివాసయాదవ్, బుషిపాక నరేష్, ఆది లింగయ్య పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



అధికారులతో చర్చిస్తున్న జెడ్పీసీఈఓ

బీబీనగర్: ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని జెడ్పీసీఈఓ శోభారాణి సూచించారు. బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె శనివారం సందర్శించి కార్యాలయ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డుల నిర్వహణ, ఉపాధి హామీ పనుల నిర్వహణ ఇతర శాఖలకు సంబంధించిన అప్‌డేట్ రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ కార్యాలయ పర్యవేక్షకులు రమేష్‌రెడ్డి ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



జానకిపురంలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

అడ్డగూడూరు: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు జానకిపురం గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను ఆయన మండల స్పెషల్ అధికారి కృష్ణతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్, ఎంపీడీఓ శంకరయ్య ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: రైతు భరోసా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలో జరుగుతున్న రైతు భరోసా సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, డీటీ నర్సింహారావు, సర్వేయర్ దేవా పాల్గొన్నారు.

రామన్నపేట: ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల ఎంపికకోసం అర్హులను గుర్తించేందుకు అధికారుల బృందం శనివారం ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించింది. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్ నాయక్, ఆర్ఐ శోభ, ఉన్నారు.

వలిగొండ: వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు గుర్తించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మండల స్థాయి అధికారులు శనివారం నరసాపురం, ముద్దాపురం, గొల్లపెల్లి,టేకులసోమారం, వలిగొండ, వెల్వర్తి గ్రామాల్లో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, డీటీ పుష్ప, ఆర్ఐలు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: రైతు భరోసా సర్వే బొమ్మలరామారం మండలంలో కొనసాగుతోంది. ఇద్దరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వ్యవసాయాధికారుల బృందం శనివారం సాగుకు యోగ్యం కాని భూములను పరిశీలించి డేటా ఎంట్రీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు ఫీల్డ్ విజిట్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఐలు వెంకట్‌రెడ్డి, నరేష్, సర్వేయర్ శ్రీనివాస్, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓలు వరలక్ష్మి, వెంకటేష్ పాల్గొన్నారు.

సాగు నీరు అందించాలి

రాజాపేట: రాజాపేట మండలానికి సాగు నీరు అందించాలని మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో రెండోరోజు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కాగా.. సాయంత్రం సమయంలో పోలీసులు దీక్ష వద్దకు చేరుకుని శిబిరాన్ని ఎత్తివేయించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, జశ్వంత్, బీరయ్య, బొంగోని ఉప్పలయ్య గౌడ్, భిక్షపతి, ఎర్రగోకుల సత్తయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సదుపాయాలు కల్పిస్తున్నాం

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎండీ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ



సమావేశంలో మాట్లాడుతున్న రెహమాన్ చిస్తీ

మోత్కూరు: జిల్లాలోని శాఖా గ్రంథాలయాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎండీ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ అన్నారు. శనివారం మోత్కూరు శాఖా గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అసంపూర్తిగా మిగిలి పోయిన అదనపు భవన నిర్మాణ పనులు పరిశీలించారు. గ్రంథాలయాలకు ఫర్నిచర్, ఎల్ఈడీ లైటింగ్, ఫ్యాన్లు, టాయిలెట్స్, బాత్‌రూమ్ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. దాతల విరాళాలతో 10 వేల పుస్తకాలు సేకరించడాన్ని నిర్వాహకులను అభినందించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ సీహెచ్ బాబుచారి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ సమీర్, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలమల్లు, బయ్యని రాజు, పోలినేని స్వామిరాయుడు, నగేష్ ఉన్నారు.

పనుల పరిశీలన

గుండాల: గుండాలలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవన తొలగింపు పనులను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రెహమాన్ చిస్తీ శనివారం పరిశీలించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుండాలలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సమావేశంలో ఆ సంస్థ జిల్లా కార్యదర్శి సుధీర్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ షర్ఫోద్దీన్, నాయకులు రామ్‌రెడ్డి, చిందం ప్రకాష్, జి.వెంకన్న, దార సైదులు, పి.నారాయణ, సిరాజోద్దిన్, బి.అయిలయ్య, డి.వెంకన్న, కె.భాస్కర్, కె.రవికుమార్, డి.శివకుమార్, ఏఈ సుధీర్‌కుమార్, గ్రంథ పాలకుడు జి.మధుసూదన్‌రెడ్డి, పల్లెర్ల యాదయ్య పాల్గొన్నారు.

ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు

యాదగిరిగుట్ట: మదర్ డెయిరీలో తమ రెండేళ్ల కాలంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, నార్మూల్ సంస్థను లాభాలను చేకూర్చే విధంగానే కృషి చేశామని మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పదవీ కాలంలో ఉన్న పాలకవర్గం అవకతవకలు పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుత నార్మూల్ చైర్మన్ గూడిపాటి మధుసూదన్ రెడ్డి అవగాహన లేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సంస్థలో 25 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను కాపాడుకునేందుకు వారిలో 180 మంది ఉద్యోగులను ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిబంధనల ప్రకారమే పర్మినెంట్ చేశామని పేర్కొన్నారు. తమ హయాంలో రూ.12 కోట్లలో రూ.6 కోట్లతో పెరుగు ప్లాంట్, నూతన బ్రాయిలర్స్‌తో పాటు నార్మూల్ భవనాన్ని సుందరీకరించామని తెలిపారు. మిగతా రూ.6 కోట్ల నిధులతో రోజుకు అదనంగా 60 వేల లీటర్ల పాలకు కట్టివ్వడంతో పాటు స్కిన్ మిల్క్ విక్రయాలకు, రైతులకు లీటరుకు రూ.5 బోనస్‌ను కల్పించేందుకు వాడామని పేర్కొన్నారు. గ్రాంట్స్ తీసుకురాని చైర్మన్ మధుసూధన్‌రెడ్డికి సంస్థ భూములను విక్రయించే అర్హత లేదని తెలిపారు. దమ్ముంటే ఒక ఏడాది పాటు నష్టాలు లేకుండా సంస్థను కొనసాగించి చూపాలని, అలా కొనసాగిస్తే భూములను విక్రయించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. తమ పాలనలో చేపట్టిన అభివృద్ధి, ఖర్చు ఆధారాలతో సహా వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

విద్యార్థులకు సైకిళ్ల బహూకరణ



సైకిళ్లు అందజేస్తున్న ఉదయ్‌రెడ్డి

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న చొల్లరామారం, కంచనపల్లి, బొడ్డుగూడేనికి చెందిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేల విలువైన మూడు సైకిళ్లను రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు రాధాకిషన్‌రెడ్డి, సర్వారెడ్డి పాల్గొన్నారు.

ఆవుల పట్టివేత

చౌటుప్పల్ రూరల్: బొలేరో వాహనంలో ఆవులను అక్రమంగా కబేళాకు తరలిస్తుండగా పోలీసులు శనివారం పట్టుకున్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఆవులను తరలిస్తున్న బొలేరో వాహనాన్ని పట్టుకున్నారు. అందులో ఆరు ఆవులు ఉన్నట్లు గుర్తించారు. కోదాడ నుంచి హైదరాబాద్‌లోని ఫలక్‌నుమలో ఉన్న కబేళాకు తరలిస్తున్నట్లు బొలేరో వాహనం డ్రైవర్ ఎస్‌కే ఆరిఫ్, క్లీనర్ ఎస్‌కే ఖాదీర్ తెలిపారు. వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. పట్టుబడిన ఆవులను గోశాలకు తరలించినట్లు చెప్పారు.

భువనగిరిలో ఏడు గేదెలు..

భువనగిరి: భువనగిరి పట్టణంలో వాహనంలో తరలిస్తున్న గేదెలను శనివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లా కమ్మాల్ సంత నుంచి హైదరాబాద్‌లోని కబేళాకు గేదెలను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై లక్ష్మీనారాయణ బైపాస్ రోడ్డులో తనిఖీ చేపట్టగా.. ఏడు గేదెలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

అక్రమ కట్టడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రాజాపేట: అక్రమంగా చేస్తున్న ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ రాజాపేట మండలంలోని జాల గ్రామస్తులు శనివారం కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మొగిలి కిష్టయ్యకు గతంలో పనిచేసిన సర్పంచ్ 100 గజాల ఖాళీస్థలాన్ని ఇవ్వగా.. ధ్రువపత్రాన్ని మార్చి ఇష్టానుసారంగా ఇల్లు, ప్రహరీ నిర్మిస్తున్నాడని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన సుంకరి సూరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం పరామర్శించారు. సూరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, నాయకులు బాలెంల సైదులు, సుంకరి జనార్దన్, పాల్గొన్నారు.

మల్లాపురం పాఠశాలలో యువకుల శ్రమదానం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన పలువురు యువకులు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయుడు గవ్వల రాములు అభినందించారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకుంటున్న పుట్టపాక టీం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రీమియర్ లీగ్- 2025 (సీజన్- 4) క్రికెట్ పోటీల్లో విజేతలకు శనివారం ఆయన సంస్థాన్ నారాయణపురంలో బహుమతులు అందజేశారు. పుట్టపాక లయన్స్ టీంకు ప్రథమ బహుమతి, పోలీస్ వారియర్స్ టీంకు ద్వితీయ బహుమతులు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 5ఎకరాల్లో అత్యాధునిక హంగులతో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నర్సింహ, ఉప్పల నాగరాజు, గుత్త ఉమాదేవి, వీరమళ్ల భానుమతి, జైపాల్‌రెడ్డి, భిక్షపతినాయక్, జక్కలి ఐలయ్య, కొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాద మృతులకు అంత్యక్రియలు



అంతిమ యాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

మోత్కూరు: మహారాష్ట్రలోని షిర్డీ సమీపంలో ఈ నెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన శ్యాంశెట్టి ప్రేమలత (57), పెద్ద కుమార్తె తొల్పునూరి ప్రసన్నలక్ష్మి (42), ఆమె కుమార్తె అక్షిత (21), ప్రేమలత మనవడు వైద్విక్ (6 నెలల బాలుడు) అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం వారి మృతదేహాలు స్వగ్రామానికి తీసుకురాగా.. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రేమలతకు ఆమె చిన్న కుమార్తె స్రవంతి, పెద్ద కుమార్తె ప్రసన్నలక్ష్మికి ఆమె మామ సత్యనారాయణ తలకొరివి పెట్టారు.

ఆటోలో గర్భిణి ప్రసవం

భువనగిరి: గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. ఈ సంఘటన శనివారం మండల పరిధిలోని తాజ్‌పూర్ గ్రామంలో జరిగింది. బిహార్ రాష్ట్రానికి చెందిన కుష్బూదేవి, భర్త అఖిలేష్ యాదవ్ గ్రామానికి వలస వచ్చారు. అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆమెను ఆటోలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా.. పట్టణ శివారులోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపానికి చేరుకోగానే ప్రసవించింది. ఆటో డ్రైవర్ 108 సిబ్బందికి సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకుని మహిళకు, శిశువుకు ప్రాథమిక చికిత్స అందించి, ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రెండు కార్లు ఢీ.. పలువురికి గాయాలు

యాదగిరిగుట్ట రూరల్: కారును వెనుక నుంచి మరో కారు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న మారుతీ కారు వంగపల్లి సమీపంలోకి రాగానే అండర్‌పాస్ బ్రిడ్జి పనులు జరుగుతుండడంతో డ్రైవర్ వేగాన్ని తగ్గించాడు. దీంతో వెనక నుంచి అతివేగంగా వస్తున్న ఇన్నోవా వాహనం ముందు వెళ్తున్న మారుతీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కార్లల్లో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో భువనగిరిలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారు భువనగిరి, హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



భువనగిరి: ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

భువనగిరి, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట రూరల్, భూదాన్‌పోచంపల్లి, రామన్నపేట: దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని శనివారం భువనగిరిలో టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్తా, నాయకులు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, మాటూరి శ్రీనివాస్, నాయిని విద్యాసాగర్, మాటూరి ఆంజనేయులు పాల్గొన్నారు. సంస్థాన్ నారాయణపురంలో టీడీపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు, రాంరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశం, జంగయ్య, భగవంతయ్య పాల్గొన్నారు. బొమ్మలరామారంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్‌లు జూపల్లి భరత్, జూపల్లి పాండు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు శాదం కృష్ణ, బేతాల బాల్ నర్సింహ, ఉప్పల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగు బాల్‌నర్సయ్య, పద్మారెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, నరసింహ, బాబురావు, కృష్ణ నివాళులర్పించారు. భూదాన్‌పోచంపల్లిలో టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అడహక్ కమిటీ సభ్యుడు మీసాల నర్సింహ, పట్టణ మాజీ అధ్యక్షుడు బైరు లక్ష్మయ్య పాల్గొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రామన్నపేటలోని ఆస్పత్రిలో రోగులకు టీడీపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మయ్య, వెంకటేశం, జంగయ్య, పర్వతాలు పాల్గొన్నారు.